తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
14 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

- ○పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సన్నద్ధం కావాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ○ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- ○సన్నరకాల ధాన్యాన్ని గుర్తించి వాటిని ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు
- ○ ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26 కు సంబంధించి వరి పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై అదనపు కలెక్టర్ బి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389, సాధారణ రకం ధాన్యానికి 2369 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు,టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమంలి పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర మహిళా సంఘం కార్యవర్గం ఎన్నిక!

**రాయికల్ సెప్టెంబర్13 (జనం సాక్షి):**
రాయికల్ సంఘమిత్ర (శివాజీ) మహిళా సంఘం కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది. అధ్యక్షురాలిగా ఎద్దండి నివేదిత రెడ్డి ఉపాధ్యక్షురాలిగా పాతూరి కావ్య రెడ్డి కోశాధికారి గా బోడుగం భావన రెడ్డి ప్రధాన కార్యదర్శి గా కొయ్యడి సనజ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా పాతూరి వనజరెడ్డి,జిల్లాల భాగ్యరెడ్డి,కుంబాల అక్షర రెడ్డి నాగిరెడ్డి స్వప్న రెడ్డి, ఎద్దండి మమత రెడ్డి, ఎద్దండిసుష్మిత రెడ్డి,తురగ రోజ రెడ్డి,కుర్మ కవితరెడ్డి, పిన్ రెడ్డి మంజుల రెడ్డి, పటేల్ రమా రెడ్డి,బేతి మానస రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని శివాజీ గోనె కాపు రైతు సంఘం మరియు సంఘమిత్ర శివాజీ యూత్ సభ్యులు అభినందించారు.





## టమాటా సాగు లాభాలు బాగు!

- ○పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ
- ○ఒక్క రోజుకు 10 వేల సంపాదన పండిస్తున్న రైతు

**కోరుట్ల సెప్టెంబర్13 (జనంసాక్షి):** వ్యవసాయం చేయడానికి ఈతరం వాళ్లు అంతగా ఆసక్తి కనబర్చరు ఉన్న రెండు, మూడు ఎకరాల్లో సాగు చేయడం దండగే అనేవాళ్లు ఉన్నారు. అయితే మార్కెట్ అంచనాలను గమనిస్తూ డిమాండ్ తగ్గ పంటలు వేస్తే వ్యవసాయం పండుగే అని నిరూ పిస్తున్నాడు. కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ రైతు గంగాధర్,ఆధునికి పద్ధతుల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్నాడు. ప్రత్యామ్నాయ సాగు వైపు చూడాలని ప్రభుత్వం సూచిస్తున్న నేపథ్యంలో అదే బాటలో నడిచి మంచి ఫలితాలు సాధిస్తున్నాడు. తనకున్న 3 ఎకరాల్లో ప్రసుత్తం టమాటసాగు,చిక్కుడుకాయ, బీరకాయ,కాకరకాయ, మిర్చి పంటలు, 25 గుంటల బంతి తోట, పండిస్తున్నాడు. పంటల సాగు కోసం డ్రిప్ విధానంలో మొక్కలకు సరిపడా నీళ్లు అందడంతో నీటి వృథా కూడా ఉండదు. ఇక బెడ్ పద్ధతిని వినియోగించడం వల్ల మొక్కకు గాలి, వెలుతురు సమృద్ధిగా అందడంతో అధిక దిగుబడులకు వస్తాయని తెలిపారు. అత్యాధునిక సేద్యపు పద్ధతులు, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు రైతులకు వ్యవసాయాన్ని లాభాసాటిగా మారుస్తున్నారు.

**మంచి డిమాండ్ ఉన్నది!**

నాకున్న పొలంలో టమాట, బీరకాయ, మిర్చి, వంటి కూరగాయలను సాగుచేస్తున్నా. ప్రతి రోజూ కూరగాయలను తెంపి మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తా. తాజాగా ఉండటంతో మంచి ధర కూడా లభిస్తుంది. ప్రసుత్తం ఎకరా పొలంలో టమాట సాగు చేశా. పెట్టుబడి ఒక్క లక్ష రూపాయల ఖర్చు కాగా... ఒక్క రోజుకు




మార్కెట్కు టమాటా పంపిస్తే పదివేలు సంపాదన పండిస్తున్న రైతు.

**!గంభీర్ పూర్ ,రైతు గంగాధర్!**

## కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు నిర్వహిస్తాం

### ఏఐటీయూసీ డివిజన్ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సంస్థ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఏఐటీయూసీ ఆర్జీ-2 డివిజన్ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ యజామాన్యాన్ని హెచ్చరించారు. శనివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఎన్నోసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీనికి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. దీంతో కొన్ని యూనియన్‌లు గుర్తింపు సంఘం ఎం చేయడం లేదని ఆరోపిస్తున్నారని అన్నారు. దీనికి అనేక పోరాటాలు చేస్తున్నామని కానీ యాజమాన్యం సమస్యల పరిష్కరంలో కాలాయాపన చేస్తుందని తెలిపారు. సొంతింటి పథకంపై కమిటీ ముందుకు సాగలేదన్నారు. సంస్థ ఆర్జించిన వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డును యధావిధిగా నిర్వహించాలని, అధికారులకు చెల్లిస్తున్నట్లు అలవెన్స్‌లు కార్మికులకు కూడా చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ కోట్ల రూపాయలను రాబట్టాలని కోరారు. రామగుండం ఏరియాలో కార్పోరేట్ ఆసుపత్రిని నిర్మాణం చేపట్టాలని, ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్ వెంటనే కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిందని తెలిపారు. కార్మిక సమస్యలను పరిష్కరించడంలో తమ యూనియన్ ప్రతినిధులు సీఅండ్ఎండీ, డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఒకవేళ సమస్యలు పరిష్కరం కాకపోతే అన్ని సంఘాలను కలుపుకుని పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎల్. ప్రకాష్, కంది రాజరత్నం, బీ. అన్నారావు, మామిడి మహేందర్, బుర్ర తిరుపతి, ఎం. మహేందర్, కోంర్ర సత్యనారాయణ, సెగ్గం శంకర్, ఎంబడి పోచన్న, తాళ్లపెల్లి నారాయణ, కడారి లింగమూర్తి, మల్లేష్, వెంకటస్వామి, కుమారస్వామి, జితేందర్, నరేష్, రాజశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "సింథటిక్ వాకర్ ట్రాక్ "నిర్మాణానికి నిధులు మంజూరు చేయించండి

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కోరిన కసుబోజుల వెంకన్న



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మైదానం నడవడానికి అనువుగా లేనందున వాకర్స్ చాల ఇబ్బందులు పడుతున్నారని హైదరాబాదులో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని కలిసి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిం చాలని కోరానని జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని 30 వార్డుల ప్రజలు అలాగే చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ప్రతి రోజు ఉదయం- సాయంత్రం అన్ని వర్గాల ప్రజలు, యువతి, యువకులు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, పదవి విరమణ పొందినవారు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు ఇదే కాక పోలీస్, మిల్ట్రీ ఉద్యోగ అవకశాల కొరకు ఈ మైదానంలో శిక్షణ పొందుతారన్నారు. అలాగే ఆరోగ్య రీత్యా ఇప్పుడున్న మనిషి కి జీవితంలో నడవడం ఒక భాగం అయిందని, కాని మైదానం అనువుగా లేకపోవడంతో చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మైదానం సుమారుగా 800 మీటర్లు ఉంటుందని కనుక ఈ మైదానంలో నడవడానికి అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండటానికి "సింథటిక్ వాకర్ ట్రాక్" నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కోరామన్నారు.

## ఫోటో వీడియో పోస్టర్ ఆవిష్కరణ



**ముస్తాబాద్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్నటువంటి ఎక్స్పో కార్యక్రమం సందర్భంగా క్రేజీ ఫోటో యూనియన్ ముస్తాబాద్ వారి ఆద్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించిన అధ్యక్షులు బద్దీపడిగే నందు రెడ్డి, ఉపాధ్యక్షులు: అంజిప్రధాన కార్యదర్శి వెంకటేష్కో, శాధికారులు. వేణు, సభ్యులు. దుబ్బాక రాజు కానోడి రమేష్, జాషువా పాల్గొన్నారు

## నాగపూర్‌లో జరిగే ఆలిండియా రెస్క్యూ పోటీలకు ఎంపిక

### రెండు పురుషుల జట్టుకు 16మంది, ఒక మహిళా జట్టుకు 8మంది



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 రెస్క్యూ ఆధ్వర్యం లో రెండు రోజులపాటు నిర్వహించిన సింగరేణి రెస్క్యూ పోటీల్లో సత్తా చాటిన సభ్యులను మంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నాగపూర్‌లో జరిగే ఆలిండియా రెస్క్యూ పోటీ లకు ఎంపిక చేసినట్లు రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరి ంటెండెంట్ జీ. రాజేందర్ రెడ్డిలు తెలిపారు. శనివారం రెస్క్యూ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. రెండు పురుషుల జట్లలో 16మంది, ఒక మహిళా జట్టు 8మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. పురుషుల జట్టులో.... చీర్లంచ రమేష్ (ఫిట్టర్), ఎన్. భానుప్రసాద్ (ఓవర్‌మెన్), గుజ్జుల రాకేశ్ (జెఎంఈటీ), పిక్కల కుమారస్వామి (జనరల్ అసిస్టెంట్), అబాల శ్యాంకుమార్ (జేఎంఈటీ), జె.మురళీ (సీనియర్ మైనింగ్ సర్దార్) జి. శశాంక్ (ఓవర్‌మెన్), గెల్లు పరమేష్ (సీనియర్ అండర్ మేనేజర్) సీహెచ్. శ్రీవిఘ్నాన్ (బదిలీ వర్కర్) సామల మధుసూధన్ రెడ్డి (ఓవర్‌మెన్), జి. ప్రమోద్ కుమార్ (ఎంజీటీ), ఆర్. అజయ్ (సీనియర్ మైనింగ్ సర్దార్), గౌస్‌పాషా (ఎంజీటీ), ఆర్. సురేష్ (జనరల్ అసిస్టెంట్), బి. నితిన్ కుమార్ (ఎంజీటీ), ఎస్. శ్రీనివాస్ రెడ్డి (షాట్‌ఫైరర్) ఉన్నారు. మహిళా జట్టులో... అంబటి మౌనిక (ఎంజీటీ, పీవీకే.5) మాలోతు అనుషా (ఎంజీటీ, కేటీకే 5), వీసం కృష్ణవేణి ( (ఎంజీటీ, పీవీకే.5), లక్కం స్వాతి (ఎంజీటీ, కేటీకే.5), శ్రీరాం స్వాతి ( (ఎంజీటీ, కేటీకే.5) బానోతు చందన జావేరి( (ఎంజీటీ, పీవీకే.5), చల్లా గాయత్రి (ఎంజీటీ, పీవీకే.5), దూడెల షైనీ (ఎంజీటీ, కేటీకే.5) ఎంపిక చేసినట్లు తెలిపారు.

## టెట్ తీర్పుపై రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించాలి

### స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భీమనాథుని రవి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) తీర్పునకు ఉపాధ్యాయ నాణ్యతను నిరంతరం మెరుగుపరచాలనే సూత్రాన్ని ప్రభుత్వం సమర్ధిస్తుందని, భవిష్యత్ నియామకాలకు టెట్ తప్పనిసరి అవసరంగా ఉండాలని, ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఈ అవసరాన్ని పునరాలోచనలో వర్తింపజేయడం తీవ్ర ఆందోళనను సృష్టించిందని, 2011 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భీమనాథుని రవి అన్నారు. శనివారం వేములవాడలో జిల్లా కౌన్సిల్ సమావేశం మరియు జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా రేవోజు సదానందం, ప్రధాన కార్యదర్శిగా మొగిలి లక్ష్మణ్, ఆర్థిక కార్యదర్శిగా బొగ్గారపు నవీన్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు భీమనాథుని రవి మాట్లాడుతూ టెట్ అర్హత లేని అందరు ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు రెండేళ్లలోపు దానిని పొందాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించిందన్నారు. వారు అలా చేయడంలో విఫలమైతే, వారు టెర్మినల్ బెనిఫిట్‌లతో తప్పనిసరి పదవీ విరమణను ఎదుర్కొంటారన్నారు. ఐదు సంవత్సరాల కంటే తక్కువ సర్వీస్ మిగిలి ఉన్న ఉపాధ్యాయులు పదవీ విరమణ వరకు కొనసాగడానికి అనుమతించబడ్డారని, కానీ పదోన్నతికి అర్హత లేదన్నారు. 2011 కు ముందు నియమించబడిన 70 వేల మందికి పైగా ఉపాధ్యాయులపై ఈ తీర్పు ప్రభావం చూపిందని, ఈ తీర్పు పై ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. 2011 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని మన యూనియన్ ప్రభుత్వాన్ని కోరిందన్నారు. ఈ తీర్పు ప్రస్తుత రూపంలో అమలు చేయబడితే, సామూహిక తప్పనిసరి పదవీ విరమణలకు కారణమవుతుందన్నారు. తెలంగాణ లోని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతకు కారణమవుతాయన్నారు. తక్కువ సమయంలో టెట్ అర్హత కలిగిన ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం లేదా శిక్షణ ఇవ్వడం ఆచరణాత్మకంగా అసాధ్యమ న్నారు. కొత్త నియామకాలకు మాత్రమే కనీస అర్హతలను నియంత్రించే సెక్షన్ 23 కింద, ఉచిత మరియు తప్పనిసరి విద్యకు పిల్లల హక్కు చట్టం, 2009 ఆధారంగా సమీక్ష పిటిషన్ దాఖలు చేయబడుతుందన్నారు. ఇప్పటికే సేవలో ఉన్న ఉపాధ్యాయుల తప్పనిసరి పదవీ విరమణకు కారణం కాదన్నారు. టెట్ని ప్రవేశపెట్టిన ఆగస్టు 23, 2010న ఎన్సిటి ఈ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఆ తేదీకి ముందు నియమించబడిన ఉపాధ్యాయులకు దాని నిబంధనలు వర్తించవన్నారు. చట్టబద్ధంగా నియమించబడిన ఉపాధ్యాయుల యొక్క సంక్రమిత హక్కులను దెబ్బతీస్తుందన్నారు. విద్యా వ్యవస్థ యొక్క స్థిరత్వాన్ని దెబ్బతీస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే అన్ని నియామకాలకు టెట్ ఖచ్చితంగా పాటిస్తూనే, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయుల జీవనోపాధి మరియు సేవా హక్కులను రక్షించడం ద్వారా ఈ సమతుల్యతను సాధించడానికి సమీక్ష పిటిషన్ ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర బాధ్యులు రవీందర్ రెడ్డి, యాదగిరి, పిఆర్సీ కమిటీ సభ్యులు కందుకూరి దయానంద్, అసోసియేట్ అధ్యక్షులు అరుకటి మల్లేశం, రాష్ట్ర బాధ్యులు చాట్ల మల్లేశం, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## చెట్టు కొమ్మలకు చిక్కిన విద్యుత్ తీగలు

### ప్రమాద భయం



**రాయికల్ సెప్టెంబర్ 13(జనం సాక్షి):** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ ప్రధాన రహదారి ఏటీఎం సమీపంలో విద్యుత్ తీగలు చెట్టు కొమ్మలకు తగులుతూ ఉండటంతో ప్రమాద భయం నెలకొంది. వర్షాకాలం కారణంగా గాలి వానలకు చెట్టు కొమ్మలు విరిగిపడితే విద్యుత్ తీగలు తెగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ మార్గంలో రెండు ప్రైవేట్ పాఠశాలలు ఉండటంతో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. విద్యు త్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించిన గ్రామస్తులు, ప్రమాదకరంగా వేలాడుతున్న తీగలను వెంటనే తొలగించి సరిచేయాలని కోరుతున్నారు.

# మొక్కలు నాటిన ఈడి వెంకన్న యాదవ్



**గోదావరిఖని, జనంసాక్షి :**ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్ ఆద్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ.డి) కోల్ మూవ్ మెంట్ బొగ్గు రవాణా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ పవర్ హౌజ్ కాలనీ శ్రీ దుర్గ మాత దేవాలయం ఓల్డ్ 18 మె.వా. పవర్ హౌస్ వద్ద ఈ మధ్యనే ప్రారంభించిన పార్క్ వద్ద కొబ్బరి మొక్కలు నాటడం జరిగినది. ఆలాగే జిడికే.5 ఓపెన్ కాస్ట్ కూడా సందర్శించడం జరిగినది ఈసందర్భముగా వారికి జియం క్వాలిటి డిపార్ట్మెంట్ అధికారులు శాలువ కప్పి స్వాగతం పలికారుఈ సందర్భముగా శ్రీ వెంకన్న జాదవ్ ఇ.డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గును తీసే ప్రక్రియలో భాగంగా మరియు బొగ్గును రవాణా చేసే ప్రక్రియలో భాగంగా కొంత ప్రకృతికి విఘాతం అవుతుందని దాన్ని పూడ్చుడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కనీసం మనిషికి 100 మొక్కలు నాటి సింగరేణి పరిసర ప్రాంతాలను హరితవనాలుగా స్వచ్ఛమైన ప్రాణవాయును ఇచ్చే ప్రకృతి వనరులు మార్చాలని తెలిపారు. మానవ మనుగడ కోసం ప్రకృతిని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, మనం నాటే మొక్కలు వృక్షాలుగా మారి భవిష్యత్ తరాలకి ప్రాణవాయువును ఇస్తాయని అదే విధంగా వాతావరణ సమతుల్యతను కాపాడుతాయని అనేక జీవజాతులకు ఆవాస కేంద్రాలుగా మారుతాయని తెలిపారు. ఆలాగే జిడికే.5 ఓపెన్ కాస్ట్ కుడా సందర్శించడం జరిగినది. ఇట్టి ఓపన్ కాస్ట్ గనిలో జరుగుతున్న పనులను పరిశీలన చేసారు బొగ్గు తీయు క్రమంలో రక్షణ అధిక ప్రాదాన్యత ఇచ్చి నాణ్యతతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్, జియం క్వాలిటి మజుందార్, ఓసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డీజిఎం ఫారెస్ట్రీ బానోత్ కర్ణ, డిజియం క్వాలిటి హరిసింగ్, మేనేజర్స్ రమేష్, అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పోనగోటి శ్రీనివాస్ అధికారులు సురేందర్ రాజు, బ్రహ్మాజీ, దీటి చంద్రమౌళి, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జిల్లా సదస్సును జయప్రదం చేయండి




**సెప్టెంబర్ 13 (జనంసాక్షి) నిజామాబాద్ జిల్లా** కేంద్రంలో ఆదివారం నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతంగ పోరాటం వాస్తవాలు, వక్రీకరణలు అనే అంశం పైన సిపిఎం రాష్ట్ర కమిటీ వేసిన బుక్లెట్ ను జిల్లా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూస్వాములు, జాగీర్దారులు, దొరలు పేదలతో వెట్టి చాకిరి చేయించుకోవడంతో పాటు వారి పైన దాడులు దౌర్జన్యాలు చేస్తూ నిజాం నవాబుకు కపం కట్టటానికి బలవంతంగా పన్నులు వసూలు చేయటన్ని నిరసిస్తూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పెద్ద ఎత్తున పేదలు కష్టజీవులు కలిసి కమ్యూనిస్టుల నాయకత్వంలో ఏర్పడిన ఆంధ్ర మహాసభ సంఘంలో సభ్యులుగా చేరి భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా నిజాం నవాబు నిరంకుశత్వాన్ని ఖండిస్తూ ఎదిరించి 4 వేల మంది ప్రాణాలు పోగొట్టుకున్నా కూడా వెనకడుగు వేయకుండా మూడువేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఉందని ఈ పోరాటాన్ని వక్రీకరిస్తూ చరిత్రను కించపరుస్తూ ఇది ఒక మత రాజుకు వ్యతిరేకంగా మరో మతం వారు పోరాడినట్టుగా బిజెపి శ్రేణులు ప్రచారం చేస్తున్నాయని అందుకు అనుగుణంగా రజాకార్ సినిమాను ప్రదర్శిస్తూ చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. వాస్తవ విషయాలను ప్రజలకు వివరించటం కొరకు జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున సదస్సు నిర్వహించటం జరుగుతుందని, ఈ సదస్సుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్ తదితరులు హాజరవుతున్నారని. బిజెపి చేసే దుష్ప్రచారానికి తిప్పి కొట్టడానికి పార్టీల శ్రేయోభిలాషులు, లౌకిక ప్రజాతంత్ర వాదులు, పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు కార్యకర్తలు రాజు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు

## ఆర్థిక సహాయం అందించిన ఎం.పీ.అర్వింద్

**బోధన్, సెప్టెంబర్ 13 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రముఖ నగల షోరూం అయిన జోస్-అలూకస్ తృతీయ వార్షికోత్సవం సంధర్బంగ శనివారం షోరూంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)కి రూ.3,72,900/- లక్షల రూపా యల చెక్ ను అందించారు.ఈ సంధర్బంగా ఎంపీ ధర్మపురి అర్విం ద్ మాట్లాడుతూ, పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం ఈ నిధులు వెచ్చించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సంక్షేమం కోరి ఆర్థిక సహాయం అందజేసిన జోస్-అలూకస్ నగల షోరూం యాజమాన్యం సేవలు అభినందనీ యమని అన్నారు.అనంతరం హెచ్ఎం బాలచంద్రం ,ఉపాధ్యా యులు జోస్-అలూకస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, కంప్యూటర్లు, బెంచీలు, కుర్చీలు చేస్తామని హెచ్ఎం బాలచంద్రం తెలిపారు.




## కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల సాగర్ నానమ్మ వేల్పుల రాజమ్మ కుటుంబానికి ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనం రామచంద్ర రావు గారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరీ చంద్రయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్డూరి శ్రీకాంత్ సీనియర్ నాయకులు అడ్డూరి ప్రవీణ్ కుమార్, ఈర్ల పవన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రబ్బర్ డ్యామ్ నిర్మాణం సందర్బంగా పాలాభిషేకం



**నిజంసాగర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** రాష్ట్రంలోనే మొదటిసారిగా రబ్బర్ డ్యాం నిర్మాణం నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామ శివారులో నిర్మాణానికి అనుమతులు రావడంతో ఆయా గ్రామాల రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా 520 కోట్లతో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ తెలిపారు. దాదాపుగా 3.50 టీఎంసీల నీటి నిల్వ కోసం ఈ డ్యామ్ ను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చొరవతో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా మన నియోజకవర్గంలోని మల్లూర్ శివారులో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ డ్యామ్ ద్వారా చుట్టుప్రక్కల గల గ్రామాల రైతులకు 40,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ గ్రామ నిర్మాణం ద్వారా రైతులు రెండు పంటలు పండించుటకు ఎమ్మెల్యే కృషి చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. మల్లూరు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, జూకల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీ కాంతారావు చిత్రపటాలకు గ్రామ రైతులు పాలాభిషేకం నిర్వహించారు. గత ప్రభుత్వంలో రైతులను పట్టించుకోకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి న 16 నెలల్లోనే రైతాంగానికి రెండు పంటలు పండే విధంగా నీటి నిలువలకై డ్యాములు నిర్మించి రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గొల్ల హనుమాన్లు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, బుడిమే శ్రీనివాస్, బింగి శేఖర్, బండారి రాజు, గొల్ల సాయిలు, చాకలి ఎల్లయ్య, గుల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 వరకు తెలంగాణ వారోత్సవాలు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో వారోత్స వాల భాగంగా నివాళులు అర్పించిన సిపిఐ గుంటి వేణు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో గ్రామానికి చెందిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ తన్నీరు గోపాలరావు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడు భూమికోసంవి ముక్తి కోసం ఎట్టి చాకిరీ నిర్మూలన కోసం దేశముకు జమీందారులకు వ్యతిరేకంగా మహత్తర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో ఆవునూరు గ్రామానికి చెందిన పురవాస్తులు శ్రీనివాస్ చారి, నామాపూర్ గ్రామానికి చెందిన గ్రామ శాఖ కార్యదర్శి నకిర్తి ఎల్లన్న, తెర్లుమంది గ్రామానికి చెందిన బాల మల్లయ్య, అమరులయ్యారు, 79 వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ కోసం అమరులైన 4000 మంది స్మరించుకుందాం తెలంగాణ సాయుధ రహితంగా పోరాట మూలంగా 10 లక్షల ఎకరాల భూములు పేదల కోసం అయినాయి సైదా పోరాటంలో ఆడవాళ్లు లెక్కచేయని. ఆర్ఎస్ఎస్ బిజెపి హింసకు గరి చేశారు . కరుడుగట్టిన మతవాద పార్టీలు బిజెపి . విద్య పోరాటానికి సంబంధం లేకుండా తెలంగాణ సాయుధ పోరాటానికి ముస్లింలకు హిందువులకు గొడవలు వక్రీకరించడిన్ని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. తెలంగాణ సాయుధ రహితంగా పోరాటం ఇప్పటికి తరగని ఆదర్శంగా ఉంది చరిత్రకు వక్రభాషలు బిజెపి చెప్తుంది. కుల మత ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఇలాంటి వేషాలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట ధర్మేందర్, పరి పెల్లి శ్రీనివాస్, అనమేని బూదయ్య, మిద్దె నరసయ్య, ఇరవేణి వీరయ్య, బొంపల్లి పరశురాములు, నాంపల్లి కనకయ్య, రేపాక బాలరాజు, ఈర్ల బాబు గ్రామస్తులు పాల్గొన్నారు

# అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలంలోని కన్నాల రజ్వి కాలనీ చెందిన మహమ్మద్ జాహిద్ కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. జహీద్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని, (జనంసాక్షి) :** ఐటీ, ఈసి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సూచన మేరకు ఎస్సీ సబ్ ప్లాన్ నుండి పది లక్షల రూపాయలు సూరయ్య పల్లె గ్రామానికి సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల కోసం సాంక్షన్ చేయడం జరిగింది. ఈ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, మాజీ సర్పంచ్ కర్ణ కృష్ణ, మాజీ వార్డ్ సభ్యులు ఎరుకల సురేష్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించి మన నియోజకవర్గాన్ని, మన గ్రామాలని అభివృద్ధి జరగకుండా చూసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జంజర్ల మల్లేష్, యూత్ అధ్యక్షులు చంద్ర విజయ్, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, మాజీ ఎంపిటిసి భీముని వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆర్ల నాగరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓదెలు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఆరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంజర్ల రాజు, జంజర్ల గట్టయ్య, కోరవేణి కృష్ణ, ఆర్ల నారాయణ, ఆర్ల జ్ఞాని, బీసీ సెల్ మంథని మండల అధ్యక్షులు ఆయిలీ శ్రీనివాస్, చెరుకు తోట రమేష్, జంజర్ల చిన్న మల్లయ్య, పార్ల లింగయ్య, రావుల నగేష్, ఆర్ల కార్తీక్, జంజర్ల అమరేందర్, నారమళ్ళ రాజకుమార్, కొండ రాజయ్య, ఆరెల్లి వరుణ్ గౌడ్, ఆర్ల మారుతి, బొద్దుల శ్రీనివాస్, తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే



**నిజం సాగర్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**జుక్కల్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొన్ని రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా దెబ్బతి న్నటువంటి పంటలు, రోడ్లు నిర్మాణం, విద్య, వైద్యం, రవాణా, నియోజకవర్గం కు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి కోసం పలు నివేదికలను అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జుక్కల్ నియోజకవర్గం లోని నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామ శివారులో రబ్బర్ డ్యామ్ నిర్మాణానికి అనుమతులు పొందడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ రబ్బర్ డాం నిర్మాణం ద్వారా చుట్టుప్రక్కల ఉన్నటువంటి సుమారుగా 40,000 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మల్లూరు గ్రామనివాసి ఎన్నారై భుజం గారి భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కును అందించిన పోస్టల్ అధికారులు

**బోధన్, సెప్టెంబర్ 13 ( జనంసాక్షి ) :** పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసి మరణించిన మిర్జాపూర్ గ్రామానికి చెందిన సబ్బిడి హన్మాండ్లు భార్య సబ్బిడి జయశ్రీకి శనివారం ఇన్స్పెక్టర్ పోస్ట్ బోధన్ సబ్ డివిజన్ అధికారి జాదవ్ ప్రకాష్ చేతుల మీదుగా పోస్టల్ అధికారులు, గ్రామ మాజీ సర్పంచ్ సమక్షంలో ఐదు లక్షల 25 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోస్టల్ శాఖ వారి లైఫ్ ఇన్సురెన్స్, (ప్రమాద బీయం, ఆరోగ్య భీమా వంటి సేవలను వినియోగించుకొని ప్రయోజనాలను పొందాలని కోరారు. కేవలం ఒక సంవత్సరం ప్రీమియం చెల్లించిన మొత్తం భీమా సొమ్ము బోనస్ సహ పొందడం కేవలం పోస్టల్ శాఖలోనే సాధ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్దె గంగాధర్, సోమయ్య చారి, జంగిలి శ్రీను, నాగులు, సబ్ పోస్ట్ మాస్టర్ గంగాధర్, ఎంవోలు రూపేష్, సూర్యకాంత్, చంద్రశేఖర్ జెట్టి, పోస్టల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.





# రాజీమార్గమే.. రాజమార్గం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల

**మంథని, ( జనంసాక్షి) :** సుప్రీంకోర్టు ఆదేశానుసారం లోక్ అదాలత్లో కక్షిదారులు రాజీమార్గమని, రాజీ చేసుకోవడం ఇరువురు గెలుపుకు నాంది పలుకుతుందని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీమతి సునిత కుంచాల అన్నారు. శనివారం మంథని పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. లోక్ అదాలతో కక్షిదారులు ఇరువురు స్నేహ పూర్వ వాతావరణముతో కలుసుకొని, కోపాలు, భావోద్వేగా లేకుండా, డబ్బులు, సమయం వృధా కాకుండా వారి సమస్యలను పరిష్కరించుకోవడం ఇరువురి కి సంతోష కారణమని, కక్షి దారులు రాజీమార్గంలో వచ్చినట్లయితే, ఒక ప్రక్క కోర్టుకు, మరొక ప్రక్క సమయం కూడా వృధా కాదని, ఇతర అత్యవసర కేసులో పరిష్కరించుటకు, సమయం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కక్షి దారులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ లోక అదాలత్ కార్యక్రమంలో 271 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియరు సివిల్ జడ్జి శ్రీమతి వి భవాని, అడిషనల్ జూనియరు సివిల్ జడ్జీ కమారి ఎ.సుదారాణి, ద్వితీయ శ్రేణి న్యాయాది కారిణి శ్రీమతి అనురాధ ,రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ బి సురేష్, గోదావరిఖని ఎసిపి శ్రీ మడత రమేష్, అసోసియేషన్ అధ్యక్షుడు హరి బాబు, తహసీల్దార్ కుమార స్వామి న్యాయవాదులు ,వివిధ బ్యాంకుల అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబీజికెస్ జీడీకే.1వ గని పిట్ సెక్రటరీగా కానుగంటి మురళీకృష్ణ



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్ జీవన్ ఏరియా 1 ఇంక్లైన్ పిట్ సెక్రటరీగా కానుగంటి మురళీకృష్ణను అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా ప్రదీప్ ని ఆర్.జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ నియమించారుఈ మేరకు గోదావరిఖనిలోని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన జీడికే వన్ ఇంక్లైన్ ముఖ్య కార్యకర్త ల సమావేశంలో నిర్ణయించడం జరిగినదిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్, టీబిజికెస్ హయాంలో 19,000 మందికి కారుణ్య నియమకాల ద్వారా ఉద్యోగాలు లభించాయని , ప్రస్తుతం మెడికల్ బోర్డు ఎత్తివేసి కుట్ర జరుగుతుందని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని పెర్కొన్నారు కార్మికులందరూ కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అదికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్,జనగామ మల్లేష్ .వాసర్ల జోసెఫ్ .పులిపాక శంకర్ .పల్లె సురెందర్. బొమ్మ రాజశేఖర్ కనకవ్ రాజయ్య .గర్నెల్లి చంద్రయ్య .పంబాల నాగరాజు దొడ్డి శరత్ బాబు శుద్ధ శ్రీనివాస్ సంఘ స్వామి సుతారి రాజేందర్ కుక్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాతి హీరోయిన్ ఐశ్వర్య సందడి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** "హలో నిజామాబాద్ పీపుల్.. ఎలా ఉన్నారు".. అంటూ సంక్రాంతి సినిమా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ నిజామాబాద్ లో సందడి చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రోడ్లోని గోయస్ సిల్వర్ జువెలరీ షోరూం ప్రారంభోత్సవానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూతురు హన్షిత రెడ్డితో కలిసి హాజరయ్యారు. అభిమానుల కోరిక మేరకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. దేశంలోనే లార్జెస్ట్ సిల్వర్ జ్యువెలరీ షో రూమ్ గోయాజ్ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాన నగరాలతో నిజామాబాద్ పోటీ పడుతోందని నటి ఐశ్వర్య పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి పుట్టిన రోజు 17న సేవా కార్యక్రమాలు ప్రారంభం



**ముస్తాబాద్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి ):**ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షం మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షులు సొల్లా క్రాంతికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తేదీన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజులు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, కుల వృత్తుల వారిని మరియు విశ్వబ్రాహ్మణులను సన్మానించడం. ప్రభుత్వ ఆసుపత్రిలో, పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు నిర్దేశించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి, ఎదునూరి గోపికృష్ణ,మహేశ్వరీ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, సేవపక్షం మండల కన్వీనర్ పప్పుల శ్రీకాంత్, కో కన్వీనర్ దీటి సత్యం,చిట్టినేని శ్రీనివాస్ రావు,జిల్లెల్ల మల్లేశం, కమిటీకారి పద్మ,జనార్దన్,చిగురు వెంకన్న ,కాసోడిరమేష్, తిరుపతి ,ప్రశాంత్,కనకయ్య,ప్రభాకర్,మీస స్వామి,ఊరడి రాజు,నవీన్, చంద్రశేఖర్,సాయి,అధ్యక్షులు, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# యూరియా కోసం రైతుల ఆందోళన



**ముస్తాబాద్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**ముస్తాబాద్ పట్టణకేంద్రంలో గల గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపు వద్ద యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. ఉదయం 3 గంటల నుండి యూరియా కోసం లైన్లో చెప్పులు , నిలబడితే ఇప్పుడే వచ్చిన వారికి ఇస్తున్నారంటూ లొల్లి చేశారు. వెంటనే పోలీసులు వచ్చి రైతులందరికీ క్యూ లైన్ లో నిలబెట్టడంతో లొల్లి సర్దు మనిగింది. ఒక్కో రైతుకు టోకెన్లు ఇప్పించి యూరియా బస్తాలను పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి దుర్గరాజు మాట్లాడుతూ మండలానికి సరిపడే యూరియా ఉన్నదని ఇతర గ్రామాల వారు మండల కేంద్రానికి రావడంతో గొడవ అవుతు ందని ప్రతి గ్రామానికి యూరియా బస్తాలు వస్తాయని రైతులంతా వారి వారి గ్రామాలలో యూరియా తీసుకోవాలని తెలిపారు. కొన్ని గ్రామాలలో రైతులను ఆసరా చేసుకుని 267,యురియూ బస్తా రేటు 320, రూపాయలకు అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి కొన్ని గ్రామాలలో రైతులు ఆందోళన చెందుతున్నారు

## ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.



# ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని ఓం కన్వెన్షన్ హాల్ ,నార్సింగ్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలని,ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్ లు మాట్లాడుతూ ఫోటో,వీడియోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ ట్రేడ్ ఎక్స్పోలో ఫొటోగ్రఫీకి సంబంధించిన నూతన కెమెరాలు, ప్రింటింగ్, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలలో రాబోయే నూతన టెక్నాలజీ ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు .జిల్లాలోని ఫోటో, వీడియోగ్రాఫర్లు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శశి వర్ధన్,కోశాధికారి హరీష్,జిల్లా నాయకులు బీట్ల రమేష్,యెల్ల రాజు,సంపత్,రాజేష్,వినోద్,చింటు,శ్రీనివాస్, సాయి, అశోక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ మార్చి దొంగతనాలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగ కామారెడ్డిలో అరెస్ట్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**కారు నెంబర్ ప్లేట్ మార్చి దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగను కామారెడ్డిలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్టు చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు తేదీ 2025 ఆగస్టు 25 26 నాడు రాత్రి సమయంలో జరిగిన దొంగతనం గురించి ఫిర్యాదుదారుడు మాసిరెడ్డి శివ రెడ్డి అనే వ్యక్తి పట్టణ పోలీస్ స్టేషన్ కి వచ్చి, అతను మరియు అతని భార్య పిల్లలతో కలిసి ఉంటున్నాడని తేది 2025 ఆగస్టు 25: నాడు రాత్రి 8 గంటలకు ఇంటికి తాలము వేసి వేములవాడ పున్యక్షేత్రముకు దర్శనము కొరకు వేల్లినాడు తేది: 2025 ఆగస్ట్ 26 నాడు ఉదయం తిరిగి వచ్చి చూసే సరికి ఇంటి గేటు మరియు డోర్ తాళాలు పగలగొట్టి, ఇంట్లోని బంగారు నగలను ఎవరో గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో దొంగిలించినారు అని పిర్యాదు ఇచ్చినాడు. ఇట్టి విషయం లో %జ=.చీ. 477/2025 ఖ/రా% 331(4),305 కామారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించనైనది.కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర ఆదేశానుసారం, కామారెడ్డి ఏ ఎస్ పి. బి చైతన్య రెడ్డి పర్యవేక్షణలో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు సి సి ఎస్ ఇన్స్పెక్టర్ గార్ల సారధ్యంలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కేసు దర్యాప్తు లో భాగంగా శనివారం ఉదయం కామారెడ్డి హౌసింగ్ బోర్డు కలోనీలో ఒక వ్యక్తి ఒక కారులో అనుమానాస్పదంగా తిరుగుతూ, తాలము వేసిన ఇండ్ల వద్ద తన కారు ఆపుతూ, అట్టి ఇండ్లను పరిశీలిస్తున్నాడని సమాచారం రాగా, వెంటనే కామారెడ్డి టౌన్ పోలీసు వారు అక్కడికి వెల్లి అట్టి అనుమానాస్పద వ్యక్తిని కారుతో సహా పట్టుకొని విచారించగా, అట్టి కారు నెంబర్ టిజీ తో ఉన్నది కాని అట్టి వ్యక్తి హిందీ మాత్రమే మాట్లాడుతుండగా అనుమానం తో అట్టి కారు ఓనర్ వివరాలు తెలుసుకొని, అతనితో ఫోన్లో మాట్లాడగా అట్టి వ్యక్తి రాజస్తాన్ కు చెందినవాడని తెలిసింది అనుమానాస్పదంగా తిరుగుతూ పట్టుబడిన వ్యక్తిని కారుతో సహా అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరుహన్సరాజ్ మీనా ఎలియాస్ ధర్మేందర్ వ: 34 వృత్తి: పండ్ల వ్యాపారం, నివాసం: రాజస్థాన్ రాష్ట్రం, కరోలి జిల్లా, తోడాభీం తాలూకా, అజీజ్ పూర్ గ్రామం అతడు తన సహచరుడు అభిషేక్ తో కలిసి ఇటీవల కామారెడ్డి టౌన్ పరిధిలోని అశోక్ నగర్ ఏరియాలో జరిగిన ఇంటి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ నేరానికి ఉపయోగించిన కారు, దొంగతనం చేసిన కొన్ని బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఇద్దరూ నేరస్తులు గతంలో రాజస్థాన్ రాష్ట్రంలో పలు దొంగతనాలలో జైలు శిక్ష అనుభవించినట్లు తెలిసింది. ఆ తర్వాత తెలంగాణకు వచ్చి ఇక్కడ కూడా దొంగతనాలు చేయాలని యత్నించినట్లు బయటపడింది.

ఈ కేసులో ప్రధాన నిందితుడు హన్సరాజ్ మీనా ను అరెస్టు చేసి తన వద్ద నుండి 2 తులాల బంగారు ఆభరణాలను స్వాధీన పరచుకొని నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపర్చడం జరుగుతుందని తెలిపారు. మరో నిందితుడు అయిన అభిషేక్ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పరిచినము త్వరలో అరెస్ట్ చేయబడును. స్వాదీనపరుచుకున్న వాటి వివరాలు: 1 తులం రెండు బంగారు ఉంగరాలు,1 తులం బంగారు చెవిపోగులు నిందితుని వద్ద నుండి ఒక వివో మొబైల్ ఫోన్,ఒక స్విఫ్ట్ కారు (%ూ 08 ఎౌ% 9800) స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి దర్యాప్తులో భాగంగా నిందితులను పట్టుకోవడము లో చాకచక్యంగా, సమయస్ఫూర్తి తొ వ్యవహరించి నిందితులను పట్టుకున్న కామారెడ్డి పట్టణ సి ఐ నరహరి, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎండి ఉస్మాన్. ఎస్ఐపి, కామారెడ్డి పట్టణ ఎస్ ఐ లు నరేష్, బాల్ రెడ్డి మరియు సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు సిహెచ్. మహేందర్ రెడ్డి, బి.రాజావీర్, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ లు సిహెచ్. మహేందర్ రెడ్డి,బి.రాజావీర్,ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,ఇ. మైసయ, జె.రవి, హెచ్.శ్రీనివాస్, పి.శ్రవణ కుమార్, పి. రాజేంద్ర కుమార్,జి.లక్ష్మికాంత్, పోలీస్ స్టేషన్ సిబ్బంది రంగారావు, కమలాకర్, రాజు, విశ్వనాథ్, నరేష్, నవీన్, భాస్కర్, రవి, అనిల్, ప్రవీణ్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**బిచ్కుంద మద్నూర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ ఉమ్మడి మండలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే తోటకు ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింబూర్ గ్రామం నుండి వాడి గ్రామానికి ఏంతో మంది రాజకీయ నాయకులు వచ్చారు వెళ్ళారు కానీ కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అనేక గ్రామాల దిశ మారుస్తున్నారని వారన్నారు. లింబూర్ నుండీ వాడి గ్రామానికి వెళ్ళే హై లెవెల్ బ్రిడ్జి కొరకు 50 లక్షలు, మొఘ నుండి మద్నూర్ వెళ్ళే బ్రిడ్జికు 30 లక్షలు మంజరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోంగ్లీ మండల సీనియర్ నాయకులు గజానన్ దేశాయ్, మద్నూర్ మార్కెట్ వైస్ ఛైర్మన్ పరమేశ్ పటేల్, దీన్ దయాల్, శివాజీ పటేల్, పురుషోత్తం పటేల్, ఉమాకాంత్ పటేల్, లక్ష్మణ్ పటేల్, నగేష్ పటేల్, వసంత్ పటేల్, యూనుస్ పటేల్, చాంద్ పటేల్, శివా రెడ్డీ, జైపాల్ రెడ్డి, సాయలు గోండా, విలాస్, లక్ష్మణ్, శ్రీధర్, శ్రీకాంత్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, మండల కన్వీనర్ ఉషన అన్వేష్ ల ఆధ్వర్యంలో శనివారం, సుల్తానాబాద్ మండల కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు క ర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవాపక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్దేశించడం జరిగింది, ఈనెల 17న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు, 18న ప్రతి బూత్లో స్వచ్ఛ భారత్, 25న అన్ని బూత్ లలో మొక్కలు నాటడం, 2న గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి కార్యక్రమాలు విజయవంతం చేయాలని కర్ర సంజీవ్ రెడ్డి, కందుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, రఘుపతి రావు, చాతరాజు రమేష్, ప్రధాన కార్యదర్శులు కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్,సేవ పక్షం కో కన్వీనర్లు సంతోష్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నాయకులు మల్కా భాగ్యలక్ష్మి పెర్క రమేష్ ఇ గురం రామస్వామి, వడ్లకొండ మహేష్ గౌడ్, పాసిడ్ల రాజు, శేఖర్ మాస్టర్, శశి వర్ధన్ గౌడ్, నల్లవెల్లి శంకర్,వేణు, లక్ష్మణ్ ఆకుల,తదితరులు పాల్గొన్నారు.

# సాధన డిగ్రీ కళాశాల వివేకానంద జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనం సాక్షి) :** పట్టణంలోని స్థానిక సాధన డిగ్రీ కళాశాల, వివేకానంద కళాశాలలో నూతనంగా చేరిన మొదటి సంవత్సరపు విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా, ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల చైర్మెన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్,సాధన డిగ్రీ కలశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్, వివేకానంద విద్య సంస్థల డైరెక్టర్ ఉమారాణి,వివేకానంద విద్య సంస్థల డైరెక్టర్ రవీందర్,పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత పాల్గొని విద్యార్థులు రాబోయే కాలంలో ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోవివేకానంద విద్యా సంస్థల అధ్యాపకులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సందర్భంగా పలువురిని ఘనంగా సన్మానించారు.

# బిజెపి ఆధ్వర్యంలో సేవ పక్షం మండల సమావేశం

**గంభీరావుపేట సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ , ఆధ్వర్యంలో సేవాపక్షం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి సెప్టెంబర్ 17 నాడు ప్రధాని నరేంద్ర మోడీ ,,,జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవం,, మరియు విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆరోజు చేసే కార్యక్రమాల గురించి మండలంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు కార్యాచరణ గురించి వివరించడం జరిగింది నిజాం రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టి తెలంగాణ సంస్థానాన్ని భారత్ దేశంలో విలీనం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం మండల కన్వీనర్లు పత్తి స్వామి కో కన్వీనర్లు శ్రీనివాస్ చారి ఎలేందర్ ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ , మాజీ మండలాధ్యక్షుల గంట అశోక్ , నాయకులు రాజు స్వామి డాక్టర్ సత్యనారాయణ, గాండ్ల రాజం రాజు సర్వోత్తమ్ దేవేందర్ గౌడ్, పుల్య నాయక్ దేవేందర్ యాదవ్ నర్సింలు చంద్రం యాదవ్ రమేష్ ఎల్లం రాజేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# వెంకన్న సన్నిధిలో పోచారం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** :కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజ కవర్గంలోని బీర్కుర్ మండలంలో గల తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటే శ్వర స్వామిని తెల ంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవ సాయ సలహాదారులు, బాన్సు వాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అయన ప్రత్యేక పూజలు చేశారు. అదేవిదంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం లోని ఆచన్ పల్లి వాస్త వ్యులు కామేపల్లి ప్రశాంత్, ప్రవళిక దంపతులు తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి లక్ష 11 వేల 111 రూపాయల విరాళం ఆలయ ధర్మకర్త పోచారం శ్రీనివాసరెడ్డికి అందచేసారు. ఈ కార్యక్రమంలో పోచారం శంభురెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు మాజీ ఎమ్మెల్యే సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** విద్యార్థులకు మంచి విద్యాబోధన అందిస్తూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడంలో సేవలు అందించే వారికే మంచి గుర్తింపు లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న మంథ నికి చెందిన గీట్ల భరత్‌రెడ్డిని శనివారం మంథనిలోని ఆయన నివాసంలో కలిసి శాలు వా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మంథనికే గర్వకారణమన్నారు. అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

# ఆపదలో అండగా నిలుస్తున్న హెల్పింగ్ హాండ్స్

## చిన్నారి వైద్యం కోసం రూ. 60,000 ఆర్థిక సహాయం అందజేత



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాక మాన్ పూర్ మండల కేంద్రంలోని ఇస్లాం నగర్ చెందిన ఖదీర్ కుమార్తె చిన్నారి వైద్య చికిత్స కోసం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన రూ. 60 వేలు కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు హెల్పింగ్ హాండ్స్ తమవంతుగా ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి అండగా నిలుస్తుండడం అభినందనీయ మన్నారు. ఇలాగే ఇకముందు కూడా మరి ఎంతోమందికి చేయూతనించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. తమ వంతు కూడా ఆర్థిక సేవ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారగోని సతీష్, ఏ.ఎస్.ఐ రహీమ్, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మల్యాల విజయ్, గీసగోని శ్రీనివాస్ ,మహమ్మద్ జావీద్, సయ్యద్ జాకీర్, పూసాల నరసింహా చారి, మహమ్మద్ అఫ్సర్, మల్యాల నరేష్ గౌడ్, నారగోని ప్రశాంత్ , మెహ్రాజ్ ఖాన్ అహ్మద్, కీర్తి సాయి, షఫీ, సాబీర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు శివారులో చిరుత సంచారం

# భయందోళన లో గ్రామస్థులు

**నిజంసాగర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామ శివారులో అన్నారం, మల్లూరు మధ్యలో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కొన్ని రోజుల క్రితం పక్క గ్రామమైన అన్నారం గ్రామంలో పశువులదొడ్లు చొరబడి ఒక లేగ దూడను చంపితిన్నది. ఇప్పుడు మల్లూరు రాళ్లచెరువు పరిసరాల్లో సంచరిస్తున్నట్లు తెలిపారు. ఊరికి సమీపాన వ్యవసాయ సహకార కేంద్రం వెనుక భాగంలో ఉదయం పూట ఓ వ్యక్తి బహిర్భూమికి వెళ్ళగా పులి కనిపించినట్లు తెలిపారు. ఒంటరిగా వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలంటే రైతులు జంకుతున్నారు. రాత్రిపూట ప్రయాణించే వ్యక్తులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచిస్తున్నారు.

# అత్యంత ఉత్సవ పూరిత వాతావరణంలో

## కేసముద్రం మండల కేంద్రంలో ప్రారంభమైన ఐఎఫ్‌టియు రాష్ట్ర శిక్షణ తరగతులు




**గోదావరిఖని, జనంసాక్షి** :దేశ సంపద సృష్టికర్తలైన కార్మిక కర్షక వర్గాల హక్కులను రద్దు పరిచే ప్రక్రియలో భాగమే నాలుగు లేబర్ కోడ్స్ మూడు వ్యవసాయ సాగు నల్లచట్టాలు అని ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు ఉన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక హరిహర ఫంక్షన్ హాల్లో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అధ్యక్షతన ప్రారంభమైన ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను వెంకటేశ్వర రావు ప్రారంభించారు. క్లాసుల ప్రారంభానికి ముందు సంస్థ సుత్తి కొడవలి జెండాను రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ ఎగురవేయగా సుదీర్ఘకాలం విప్లవ కార్మికుల ఉద్యమ నిర్మాణానికి కృషి చేసి ఇటీవల అమరత్వం పొందిన ఐ ఎఫ్ టీ యు జాతీయ నాయకులు కామ్రేడ్ రాజ్ సింగ్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి లక్ష్మయ్య తదితరులకు నివాళులర్పిస్తూ సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. ప్రతినిధులు 2.నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించే ఉద్యమాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో ఆ ఉద్యమాలను అణిచివేయడానికి, బాధిత ప్రజా సమూహాల ప్రజాస్వామిక హక్కులను ప్రధానంగా జీవించే హక్కును హరించే కుట్రలో భాగమే మూడు నూతన నేర చట్టాలు కేంద్ర ప్రభుత్వం ముందుకు తెచ్చింద న్నారు. దేశంలో 50 కోట్లమంది కార్మిక వర్గంలో కేవలం ఆరు లేదా ఏడు శాతంగా ఉన్న సంఘటిత కార్మికులకు మాత్రమే వర్తించే కొద్దిపాటి చట్టాలను సైతం రద్దు పరచి నాలుగు లేబర్ కోర్స్ తేవడం ద్వారా కార్మికుల సంక్షేమం, ఉపాధి, ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని వారికి ఉన్న చట్టబద్ధ హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతు, వ్యవసాయ కార్మికుల, రైతు కూలీల ఉపాధి భద్రత తో పాటు రైతులకు భూమిపై హక్కు లేకుండా చేసే మోడీ ప్రభుత్వం చట్టాలను చేసి అమలు చేయడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసిందని పేర్కొన్నారుఅంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాలు తమ దేశాల్లో ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి స్థానిక యుద్దాల కు ఎగదోచేసే చర్యల కు పూనుకొంటుంది. వాణిజ్య యుద్ధాలకు తెరలేపే ప్రపంచ దేశాలు, ప్రజలు మరిన్ని ఇక్కట్లకు గురిచేసే చర్యలకు పూనుకుంటుంది. రానున్న కాలంలో కార్మిక వర్గం మరింత గడ్డు కాలాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని వారి సంక్షేమం హక్కులు మరింత సంక్షేమానికి గురవుతాయని ఈ పరిస్థితి నివారించుకోవడానికి కార్మిక వర్గం ఉంటూ అత్యంత చైతన్యపూరితంగా కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలను ప్రతిఘటించే వైపుగా అడుగులు చేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులలో ఐ ఎఫ్ టి యు ఇండియా ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, ఏ ఐ కేఎంఎస్ సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, సందేశం ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య ఆహ్వానితులుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న రాష్ట్ర నాయకులు బందారి ఐలయ్య నందగిరి వెంకటేశ్వర్లు హాజరుకాగా ఈ సమావేశంలో ఐఎఫ్ టీ యూ రాష్ట్ర నాయకులు హెచ్ లింగ్యా, ఎస్ శ్రీధర్, ఏపూరి వీరభద్రం, కోటేష్, అరుణ, అనురాధ, ఈ నరేష్, ఎడ్ల రవికుమార్. తదితరులు ఉన్నారు.

# సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా వ్యవహరించాలి



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ గార్ల ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ రోజు లిరాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, 2ఏ మోరి, ఆర్ సి ఓ క్లబ్ ప్రాంతలలో 80 మంది సిబ్బంది తో 08 టీమ్‌లి లను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించి ఈ ప్రాంతం లలో ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తుల చెక్ చేయడం జరిగింది. సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించడం అదేవిదంగాఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేయడం జరిగింది. అనంతరం అక్కడి స్థానికులతో ఏసీపీ, సీఐ మాట్లాడి ఆ ఆ ప్రాంతం లో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి గోదావరిఖని ఏసీపీ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఇతర రాష్టాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతం లో నివాసం ఉంటున్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలి అన్నారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మీమీ కుటుంబం లో ఉన్న పిల్లల పై తల్లితండ్రులు, పెద్దలు దృష్టి సారించాలని వారి యొక్క ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్ లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని, వారి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి. తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలి. ముఖ్యంగా యువత రేషన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేక లేకుండా డ్రైవింగ్ చేయడం మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. వారి వలన ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అని ఏసీపీ అన్నారు. కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, ఎ టి జి ఎస్ పి ఎస్ ఐ లు నవీన్, రాజేష్,వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టీజీ ఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

◆"కరీంనగర్ కార్పొరేషన్" పై కాంగ్రెస్ జండా ఎగరేద్దాం
◆నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి దిశా నిర్దేశం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజాపాలన ను, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగురవేయాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో డివిజన్ల అధ్యక్షులకు, ఇంచార్జిలకు, నగర కాంగ్రెస్ నాయకులకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ను ఆనుకొని ఉన్న చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యంతో పాటు అందరి పర్యవేక్షణలో కరీంనగర్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని దీంట్లో ఎటువంటి సందేహం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నాయకులు డివిజన్లలో కథానాయకులై పని చేయాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా చూడాలని, ప్రతి ఇంటింటి వారిని కలిసి నగరంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే అవకాశం ఉందని, డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు దక్కేలా చూడాలని, బతుకమ్మ చీరలు పంపిణీ లో భాగస్వామ్యం కావాలని నరేందర్ రెడ్డి సూచించారు. పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అందుకు నేనే ఉదాహరణ అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్పోరేటర్ టికెట్లు ఎవ్వరికి ఇవ్వాలో అధిష్టానం చూసుకుంటుందని ఆది ఏఒక్కరి చేతిలో ఉండదని నరేందర్ రెడ్డి అన్నారు.

అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎవ్వరమైనా పార్టీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోవలసిందే అని మేము ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి పార్టీ పదవులలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాల్సిందే అని నాకు ఎటువంటి గ్రూపులు లేవని అందరితో కలిసి నా శక్తి మేరకు పని చేస్తానని అన్నారు. మాజీ శాసన సభ్యుడు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ... పార్టీలో పని చేసిన వారికి అక్కడక్కడ పోటీ చేసే అవకాశం రాకపోయినా వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వేరే రకంగా పార్టీ అయినా అవకాశం కల్పిస్తుందని నేను నలభై ఏళ్లుగా గమనిస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో పలువురు డివిజన్ల భాధ్యులు మాట్లాడుతూ... కొంతమంది అధికారులు కనీస సమాచారం ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్లు చెప్పినట్టే వింటున్నారని నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్, లాయక్, జీడి రమేష్, చర్ల పద్మ, ఖమ్రోద్దీన్, ఎలగందుల మల్లేశం, కుర్ర పోచయ్యా, అబ్దుల్ రహమాన్, అన్ని డివిజన్ల అధ్యక్షులు, ఇంచార్జులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి

### ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి



**వేములవాడ, సెప్టెంబర్ 13(జనం సాక్షి):**రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం,వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు , ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు

### ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలి



**సైదాపూర్: సెప్టెంబర్:13( జనం సాక్షి)** సైదాపూర్ మండలంలోని రాయికల్ గ్రామ వాసి జేరిపోతుల రాజు తనకు ఉన్న పురాతనమైన ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలింది రాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికి సారీ సారీ పురాతనమైన గోడలపై రేకులు వేసుకొని నివాసం ఉంటున్నామని అన్నారు ఇటీవల కురిసిన భారీ వర్షానికి గోడలు కూడా కూలినాయి ఆ సమయంలో అందులో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగాలేదు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కూలిన ఇంటిలోనే కుటుంబంతో సహా నేను కూలినాలి చేసుకుంటూ బ్రతుకుతున్నాము అన్నారు ఇప్పటికైనా మమ్ములను గుర్తించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నిరుపేద కుటుంబానికి చెందిన నాకు రెండవ విడతలోనైనా ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలి గత ప్రభుత్వం లో నాకు ఎలాంటి లబ్ధి చేకూరలేదు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నాకు ఇందిరమ్మ ఇల్లును ఇప్పించగలరని వేడుకుంటున్నాను అని అన్నారు

## ప్రభుత్వ నిధులతో బోరు మోటార్ మంజూరు



**గంబిరావుపేట సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో సీతారాం బజార్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ,ఆధ్వర్యంలో శనివారం రోజు మంచి నీటి బోరు వేయడం జరిగి ంది, ఈ సందర్భంగా మాట్లాడుతు గత కొన్ని రోజుల నుండి ఇక్కడి ప్రాంత వాసులకు నీటి ఎద్దడి ఉండడంతో వారి దాహార్తి తీర్చేందుకు, వెనువెంటనే సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కెకే మహేందర్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ సందీప్ ఝ దృష్టికి తీసుకపోగా వెంటనే ప్రభుత్వ నిధుల ద్వారా బోరు మోటారు మంజూరు చేసి ఈ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చిన పార్టీ నాయకులకు ఆది శ్రీనివాస్ కి పొన్నం ప్రభాకర్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఎడబోయిన ప్రభాకర్ అక్క పెల్లి కమిటీ డైరెక్టర్ లక్కం నాంపల్లి కాలనీవాసులు పాల్గొన్నారు.

# సేవాగుణమే వ్యక్తిత్వ ఆభరణం

### వ్యక్తిత్వ వికాస నిపుణులు, లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి




**రామడుగు(జనంసాక్షి):** జాతీయ సేవా పథకంలో భాగంగా నిర్వహించే 7-రోజుల ప్రత్యేక శిబిరంలో పాల్గొంటున్న వాలంటీర్లు తమ వ్యక్తిగత నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి చక్కటి వేదిక అవు తుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో వెలిచాల గ్రామంలో నిర్వహిస్తున్న 7-రోజుల ప్రత్యేక వర్షాకాల శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ మహిళా సాధికారత సాధనకు ఉన్నత చదువుల్లో రాణించడంతో పాటు సమాంతరంగా సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల్లో పాల్గొంటున్న వాలంటీర్లకు నాయకత్వ లక్షణాలు, టీమ్‌వర్క్, శ్రమ విలువ, గ్రామీణ ప్రాంతాల సమస్యల పట్ల అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్, కల్చరల్ స్కిల్స్, ఓర్పు, సహనశీలత, సృజనాత్మకత ఆలోచనలు, విలక్షణ దృక్పథం లాంటివి తెలియకుండానే అలవడతాయని తెలిపారు. సాధారణ విద్యార్థులతో పోల్చితే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విలక్షణంగా కనిపిస్తారని, వారిలో ఆశావహ దృక్పథం కొట్టొచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ శిబిరంలో పాల్గొంటున్న వాలంటీర్లకు ప్రతి రోజు అల్పాహారం అందిస్తున్న వెలిచాల గ్రామ వాసి, సేవాతత్పరులు పూదరి తిరుపతి సేవానిరతిని అభినందించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా శ్రీవాణి అధ్యక్షతన వహించి మాట్లాడుతూ 11 సెప్టెంబర్ నుంచి 7- రోజుల పాటు జరుగుతున్న శిబిరంలో వాలంటీర్లు పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం, పచ్చదనం, పరిశుభ్రత, సేవచ్ఛ భారత్ లాంటి సేవలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిని శిబిర నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాసి పూదరి తిరుపతి, స్వచ్ఛంద కార్యకర్త పరశురామ్, బండపల్లి శ్రీకృష్ణతో పాటు 50 మంది వాలంటీర్లు, గ్రామ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రాయికల్ యువకుడు



**రాయికల్ సెప్టెంబర్ 13(జనం సాక్షి):**జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణనికి చెందిన బొద్దుల శివ కుమార్ అనే వ్యక్తి కి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను జి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం రోజున హైదరాబాద్ గాంధీభవన్ లో జగిత్యాల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో రాయికల్ యువకుడిక్ పదవి దక్కడం చాలా సంతోషకరమైన విషయం అని రాయికల్ పట్టణ మరియు మండల్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వినూత్న రెడ్డి జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్, ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ నిద్రపోతోంది

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లాలో ప్రయివేట్ విద్యా సంస్థలను రెండో శనివారం నాడు కొనసాగించడం విడ్డురమని, విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా నిద్ర పోతోందని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం %ాణుాఖ జిల్లా అధ్యక్షులు ఎన్. బాలరాజ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెండో శనివారం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్స్వాడ డివిజన్లో పాలు మండల కేంద్రాలల్లో ప్రయివేట్ విద్యాసంస్థలు ఏదవిధిగా కొనసాగాయని, విద్యార్థులకు మరియు ప్రభుత్వ అధికారులకు సెలవు దినంగా ప్రభుత్వం నెలకొల్పి ఆచరణలో ప్రభుత్వ రంగం పనిచేస్తున్నది కానీ ప్రయివేట్ రంగం మాత్రం ప్రయివేట్ విద్యాసంస్థలు ప్రభుత్వన్ని ఏమాత్రం పట్టించుకోకుండా ఒంట్టేద్దు పోకడలు కొనసాగిస్తూ ముందుకెళ్తూ రెండో శనివారం నాడు ప్రయివేట్ విద్యాసంస్థలు వారి స్కూల్లను యదవిధిగా కొనసాగిస్తున్నాయని అన్నారు.స్కూల్లాల్లో జరిగే అడ్మిషండ్ల కుట్రలో భాగమే ఈ ప్రయివేట్ యాజ్యమాన్యాల తీరు,ఈ లాంటి చర్యలకు పాల్పడడం... కావున విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ సెలవు దినం రోజు కొనసాగిస్తున్న ఈ ప్రయివేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని కార్యాచరణాలు కొనసాగుతాయాని హెచ్చరించారు.

# గాయత్రి విద్యానికేతన్ లో వైభవంగా వైష్ణవానం శ్రీ కృష్ణ జయంతి వేడుకలు




**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం వైష్ణవానం శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి, శ్రీ కృష్ణుని పూజించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి అందమైన అలంకరణ, సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకుల్ని ఆకట్టుకున్నాయి. వేడుకలలో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహపూర్వకంగా సందడిగా సాగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడి బాలలీలలను ప్రతిబింబిస్తూ వినోదాన్ని పంచారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి. కార్యక్రమానికి హాజరైన గాయత్రి విద్యాసంస్థల కరెస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, ప్రేమ, భక్తి వంటి విలువలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని ఆమె అన్నారు. పండుగలు మన సంస్కృతిని, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేస్తాయని, వాటి ద్వారా మానవతా విలువలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలి

## బొంకూరి సురేందర్(సన్నీ) దళిత శక్తి వ్యవస్థాపకులు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** దళితులకు 18 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను దళిత శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తే దళితులకు న్యాయం జరుగుతుందని, ఆదిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు అందేలా చూడాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికి తెలంగాణలోని దళిత సమాజానికి ఇచ్చిన హామీలు రిజర్వేషన్ల పెంపు, అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు కావడంలేదని ఎమ్మెల్యేకు సన్ని, రవి వివరించారు. ఎమ్మెల్యే సత్యనారాయణ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుపోయి చేవెళ్ళ డిక్లరేషన్ అమలు అయ్యేట్లు చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఓసీపీ-3ని సందర్శించిన రైల్వే జీఎం



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టును సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, ఈడీ కోల్ మూమెంట్ వెంకన్న జాదవ్‌లు సందర్శించారు. శనివారం ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పూలబోకేను అందజేశారు. ఆనంతరం వారితో కలిసి ఓసీపీ-3 ప్రాజెక్టును వ్యూపాయింట్ ద్వారా పరిశీలించారు. ఆనంతరం వ్యూపాయింట్ ఆవరణలో మొక్కలను నాటారు. ఓసీపీ-3 లోని బొగ్గు వెలికితీత, రవాణా వివరాలను మ్యాప్ ద్వారా పరిశీలించి తదితర వివరాలను పీఓ వారికి వివరించారు. ఓసీపీ-3 బొగ్గు ఉత్పత్తి, రవాణా స్థితి గతులను, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తీసుకోవలసిన రక్షణ చర్యలు, వాటి పనితీరు మొదలగు అంశాలపై చర్చించి తగు సూచనలు చేశారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించడానికి తగిన భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. వారి వెంట ఎం. శ్రీనివాస్, ఆర్. గోపాలకృష్ణన్, ఎ. సురేష్ రెడ్డి, రామారావు, ఎస్ఓటుజీఎం మాలోతు రాముడు, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, ఎఎస్ఓ సంతోష్ కుమార్, పీఓ ఉదయహరిజన్, పీఈ రాజాజీ, మేనేజర్ భరత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కార్మికులకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన హామీలను మరిచిన గుర్తింపు, ప్రాత్రినిధ్య సంఘాలు

## ఆర్జీ-2 డివిజన్ టీబీజీకెఎస్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్



యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో హామీలను మరిచిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలని కేవలం పైరవీలకే మాత్రమే పరిమితమయ్యారని ఆర్జీ-2 డివిజన్ టీబీజీకెఎస్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆర్జీ-2 ఏరియా వీకేపీ గనిలో కార్మికులను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా ఏఐటియూసి ఐఎన్టియుసి కార్మికులను మభ్యపెట్టడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచి ఇరవై ఒక్క నెలలు గడుస్తున్న గుర్తింపు పత్రం పొంది సంవత్సరం గడిచిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. సింగరేణి కార్మికులకు వందశాతం మెడికల్ పారదర్శకంగా చేపిస్తామని చెప్పి మెడికల్ ఇన్వాలీడేషన్ నిరంతరంగా జరగని పరిస్థితులు నెలకొన్నాయని, సింగరేణి బకాయిలు మొత్తంగా ప్రభుత్వ నుండి తీసుకొస్తామని చెప్పి 25 వేల కోట్లు నుండి 43 వేల కోట్ల వరకు బకాయిలు పేరుకపోయిన స్పందించే పరిస్థితుల్లో లేరన్నారు. అలవేన్సులపై ఇన్కమ్ టాక్స్ రద్దు చేపిస్తామని చెప్పి రెండు సంవత్సరాలుగా అలవెన్సుకు సంబంధించిన టాక్సుగా కార్మికులే చెల్లించే పరిస్థితులు ఉన్నాయని, వాటి ప్రస్తావనలేదని, సొంతింటి పథకం కింద 250 గజాలు 30 లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇస్తామని చెప్పినా అమలు ప్రక్రియ సంవత్సరం గడిచిన ఇంకా మొదలు కాలేదన్నారు. ఏఐటీయూసీ 47 హామీలు ఐఎన్‌టియుసి 36 హామీలు ఇచ్చి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచినా ఒక్క హామీ కూడా అమలు కాని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మాత్రమే కార్మిక సమస్యలు పరిష్కరించగలదని సింగరేణి కార్మికుల పక్షాన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుకై ఉంటుందని అన్నారు. పిట్ కార్యదర్శి వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, రవితేజ, కాసిం, వెంకటస్వామి, సురేందర్, రాజారాం, రాములు రాజు, శ్రీనివాస్, రామ్‌చరణ్, రంజిత్, రమేష్, వినోద్, , విష్ణువర్ధన్, సంపత్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పర్యవేక్షక సిబ్బందికి అబస్ హాజరు విధానం రద్దు చేయాలని జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి పర్యవేక్షక సిబ్బంది అయినటువంటి సిహెచ్ఓఎస్, డిపిఎమ్ఓ, ఎం పి హెచ్ ఈ, పీహెచ్ఎన్ ఎమ్ పి హెచ్ ఏ (స్త్రీలు మరియు పురుషులు) లు కొన్ని కిలోమీటర్ల దూరం వరకు కూడా ఫీల్డ్ వర్క్ చేయవలసి ఉంటుంది కాబట్టి ఫీల్ స్టాప్ కి అబస్ పద్ధతిని రద్దు చేయాలని శుక్రవారం జిల్లా వైద్యాధికారి వాణిశ్రీ,కి వినతిపత్రం అందజేశారు. పిహెచ్సి కి వెళ్లి మళ్లీ అటెండెన్స్ పెట్టి ఫీల్డ్ కి పోవాలంటే ఆలస్యం అవుతుంది కనుక ఫీల్డ్ స్టాప్ కి వెంటనే అభాష్ పద్ధతిని రద్దు చేయాలని కోరుతున్నాము. ఆరోగ్య పర్యవేక్షక సిబ్బంది అత్యవసర సమయంలో కూడా 24 గంటలు సేవలందిస్తున్నామని, జాతీయ కార్యక్రమాలు నిర్విరామంగా నిరంతరం సమయపాలన లేకుండా విధులు నిర్వహించడం జరుగుతుందని, విధుల నిర్వహణలో ఇతర శాఖలతో పోలిస్తే వైద్య ఆరోగ్య శాఖ విధుల్లో భిన్నంగా ఉంటాయి కనుక అబస్,ద్వారా ఇబ్బందులకు గురై పరిస్థితి ఉంటుంది 24 గంటలు ఎమర్జెన్సీ లో పని చేసి సిబ్బంది ముఖ గుర్తింపు ఆధార ఆధారిత అభాష్ పద్ధతిని వలన సమయపాలన ప్రధానంగా చూడడం వల్ల అటెండెన్స్ కోసం సమయపాలన మీదనే ఉద్యోగులందరూ దృష్టి పెట్టే పరిస్థితి వస్తుంది కావున రాత్రి పగలనక విధులు నిర్వహించే వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుమైన మాకు చాలా ఇబ్బందులతో పాటు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో న్యాయం చేయలేక పోయే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా,ఫీల్ స్టాప్ కి ఆధార్ ఆధారిత పద్ధతి ఆ బాస్ పెట్టడం వలన ప్రతి పీహెచ్సీఎస్,లోనే ఉండవలసి వస్తుంది దీనివలన ఫీల్డ్ వర్క్ కి సరైన న్యాయం చేయలేకపోవడం కష్టమవుతుంది. కావున వెంటనే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఆబాస్ ఆధారిత సిస్టమును ఉపసంహరించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా కోరుకుంటున్నాన్నాం. ఈ కార్యక్రమంలో,తెలంగాణపారామెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బి దేవి సింగ్ ,జిల్లా టీజీవోమెడికల్ ఫోరం అధ్యక్షులు ఉమామహేశ్వర్ టీఎన్జీవోమెడికల్ ఫోరం అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్ గౌడ్, స్టేట్ హెచ్ వన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,జాయింట్ సెక్రెటరీ కంప రమేష్ ,జిల్లా కార్యదర్శి భరత్ కుమార్,కళిముద్దీన్ లలిత,రవీందర్ ,మధుసూదన్, రాజేశం,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా వర్క్‌పీపుల్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ క్రీడాకారులకు జీఎం బండి వెంకటయ్య క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. శనివారం జీఎం చాంబర్‌లో జీఎం, యూనియన్ నాయకులతో కలిసి క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని కనబరిచి కోలిండియా స్థాయికి వెళ్లేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జీగురు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో స్టూడియో అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**బోధన్, సెప్టెంబర్ 13 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శనివారం బోధన్ పట్టణ ఫోటో స్టూడియో అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా సిఐ వెంకట నారాయణ, నిజామాబాద్ ఫోటోగ్రాఫర్స్ ఇంచార్జ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్, నిజామాబాద్ టౌన్ కమిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మురళి, ఉపాధ్యక్షులు గణేష్, సెక్రటరీ అనిల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు శ్రీకాంత్, భాస్కర్, శ్యామ్, కోశాధికారి ఉమాకాంత్, మధు సీనియర్స్ పాల్గొన్నారు.





# రామగుండంలో రాక్షస పాలన

❑ ప్రజాస్వామ్యం ఖుని.. ప్రశ్నిస్తే కేసులు.. అడిగితే కుల్చివేతలు ❑ చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయి.. ❑ 21 నెలలుగా అరాచక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.. ❑ కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేశారు ❑ 15న బంద్ ..ఛలో కలెక్టరేట్.. ❑ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం లో రాక్షస పాలన నడుస్తోంది.. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యం ఖుని చెస్తున్నారు..ప్రశ్నిస్తే కేసులు.. అడిగితే కుల్చివేతలు చేస్తూ రామగుండం ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తు రాక్షస అనందం పోందుతున్నరని, రామగుండం నియోజకవర్గంలో చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గోదావరిఖని ప్రెస్క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ బి.ఆర్.ఎస్ నాయకులు కౌశిక హరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ..21 నెలలుగా అరాచక పాలన సాగుతుందని, కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేశాయన్నారు. మీరు గోదావరిఖనిని ఏం చేయదలుచుకున్నారు..? అసలు మీ ప్రణాళిక ఏమిటి..? ప్రజలకు బహిరంగంగా వివరించాలని అన్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలేరులతో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. బి.ఆర్.ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని సోమవారం బంద్‌తో పాటు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ విలేఖరుల సమావేశం లోమాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, గాథం విజయ, బాదె అంజలి, నాయకులు బోడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్ గుంపుల లక్ష్మి నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ నీరటీ శ్రీనివాస్ తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ ఆర్శనపల్లి శ్రీనివాస్ సింహచలం రత్నకర్ జక్కుల తిరుపతి బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రవన్ ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు యాసర్ల తిమ్మెతి చింటూ కొడి రామకృష్ణ కనకలక్ష్మి బచ్చాల రాములు రామారాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాధ రావు కు బిజెపి శ్రేణుల ఘనస్వాగతం

**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** ఇటీవల ప్రకటించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చోటు దక్కించుకొని మొదటిసారి పెద్దపల్లికి విచ్చేసిన ఏరబెల్లి రఘునాథరావుకి శుక్రవారం బిజెపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు .కమాన్ చౌరస్తా వద్దకు చేరుకున్న ఆయనకు పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం ఇరువురు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో కృషి చేశారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సారధ్యంలో కేంద్రప్రభుత్వం సాధించిన విజయాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో రఘునాథరావు విజయం సాధించారని పేర్కొన్నారు. మంచిర్యాల అసెంబ్లీకి జరిగిన ఎన్నికలో ఓట్లశాతం గణనీయంగా పెరగడంలో రఘునాథరావు పాత్ర అత్యంత గొప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, శిలారపు పర్వతాలు, పోల్సాని సంపతరావు, కారంగుల శ్రీనివాస్, చిలువేరు సంపత్ కుమార్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరన్, పట్టణ ప్రధానకార్యదర్శి గుడ్ల సతీష్, బోలవేన



సురేందర్, మండల ప్రధానకార్యదర్శి ఉమేష్, గాదాసు సతీష్, పడాల శ్రీనివాస్, గుర్రాల రాజేశం, కుశనవేణి మధుకర్, పూదరి హరీష్, బొడ్డుపల్లి కుమార్, కుక్క అంజి, పోగుల రాజు, పాంపాటి శ్రీకాంత్, పూరెల్ల రాజేశం, మోసంపల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిప్టో నిందితులపై ఉక్కు పాదం మోపాలి

క్రిప్టో కేసులో అరెస్ట్ అయిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ ను పార్టీ నుంచి బహిష్కరించాలి

పోలీస్ అధికారులు క్రిప్టో కేసుపై లోతుగా విచారణ జరపాలి

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రిప్టో కరెన్సీ పేరిట సామాన్య పేద ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి కుచ్చుటోపి పెట్టిన నిందితులందరిపై పోలీసు అధికారులు ఉక్కుపాదం మోపాలనీ, మళ్లీ అలాంటి వ్యవహారాలు చేయాలంటేనే వారిలో వణుకు పుట్టేలా కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా వదిలి పెట్టవద్దనీ, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పేర్కొన్నారు. ఇప్పటికే కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ కేసు విషయంలో ప్రత్యేక దృష్టి సారించడంలో అక్రమార్కుల ఆగడాలకు కళ్లెం పడుతున్నద న్నారు. ఇందుకు ప్రత్యేక చొరవ చూపుతున్న సీపీకి రాజేందర్రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రిప్టో కరెన్సీ కేసులో శుక్రవారం అరెస్టయిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ ను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని రాజేందర్రావు కోరారు. ఈ విషయంలో పీసీసీ, డిసిసి అధ్యక్షులకు లేఖలు రాశానని పేర్కొన్నారు. శనివారం వెలిచాల



రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడులు పెడితే అధికంగా లాభాలు వస్తాయని కొంతమంది మాయమాటలు చెప్పి పేద ప్రజల వద్ద నుంచి వసూలు చేసి కోట్లాది రూపాయలను పెట్టుబడులు పెట్టించారని ఆరో పించారు. కొద్దిరోజులకే కోట్లాది రూపాయలు వసూలు చేసి కుచ్చుటోపి పెట్టి సామాన్య ప్రజలను మోసగించారనీ, ఈ వ్యవహారంలో జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సూత్రధారులు అందర్నీ అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కట్ల సతీష్ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారనీ, అంతకు ముందు బీఆర్ఎస్ లో పనిచేశారని, బీఆర్ఎస్ లో ఉండగానే కట్ల సతీష్ క్రిప్టో కరెన్సీ వ్యవహారం నడిపించారనీ, బీఆర్ఎస్ లో ఉండగానే అనేకమంది నుంచి డబ్బులు వసూలు చేశారని పేర్కొన్నారు. అనేకమంది నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఆ పార్టీ నేతల ప్రధాన పాత్ర ఇందులో ఉండటంతోనే నాడు ప్రభుత్వం ఎలాం టి చర్యలు తీసుకోలేకపో యిందనీ, చర్యలకు జంకిందనీ, ఆనాడే కఠిన చర్యలు తీసుకుంటే నేడు పేదలకు ఇలాంటి కష్టాలు రాకుండా ఉండేవని రాజేందర్ రావు మండిపడ్డారు. ఈ వ్యవహారంలో ఎంతటి వారున్నా నిందితులను పోలీసు అధికారులు వదిలి పెట్టవద్దని రాజేందర్ రావు సూచించారు. క్రిప్టో బాధితులు ఎలాంటి భయాందోళన చెందకుండా నిర్భయంగా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా పారమిత ఉపాధ్యాయుల రంగేళి సాంజ్ వేడుకలు

## పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు






**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
కరీంనగర్ పట్టణ శివారులోని మహాలక్ష్మి కన్వెన్షన్లో సుమారు 700 మంది పారమిత ఉపాధ్యాయులు "రంగేళి సాంజ్" అనే పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత పాఠశాలల ఉపాధ్యాయులందరూ వివిధ నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, నాటికలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు బోధననే కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపడానికి అప్పుడప్పుడు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పారమిత గత 30సంవత్సరములనుండి ఇలాంటి కార్యక్రమాన్ని చేపడుతూ వారి మనసులలో ఆనందాన్ని నింపుతున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేశ్, ప్రాచీ, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, గోపీకృష్ణ, శర్మిష్ఠ, కవితాప్రసాద్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ సివి రామన్ హాస్టల్ 3

**కరీంనగర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ సివి రామన్ హాస్టల్ 3 వార్డెన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ విజయ లక్ష్మి మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులను ఏమైనా సలహాలు సూచనలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై హాస్టల్లోని వసతులతోపాటు ఆహారం మెను, స్టోర్ రూమ్ మెయింటెనెన్స్, వంట రూము, ఆర్వో వాటర్ ప్యూరిఫైడ్, స్టడీ రూమ్స్, విద్యార్థులకు మోటివేషనల్ ప్రోగ్రామ్స్, హెల్త్ క్యాంప్, కాలేజ్ రెగ్యులరటి, మొబైల్ ఫోన్ల వినియోగం తదితర అంశాలపై చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ లోని పరిస్థితి, విద్యార్థుల క్రమశిక్షణ తదితర విషయాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులను సలహాలు సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా హాస్టల్ అవార్డెన్ విజయలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు, హాస్టల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

◆ **రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** రామగుండం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలి తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామగుండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల పై క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు.రామగుండం నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్ ద్వారా సాచురేషన్ పద్దతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పొరేషన్ చేపట్టాలని అన్నారు.ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, డిపిఓ వీర బుచ్చయ్య, ఈఈ పి ఆర్ గిరీష్ బాబు, రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పు తీసుకుని చెల్లించకపోవడంతో నలుగురు సింగిల్ విండో డైరెక్టర్లు తొలగింపు

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 13, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్డిపేట, అల్మాస్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండోలలో బయటపడ్డ అక్రమాలు, సోషల్ అడిట్‌లో నిజాలు తేలడంతో నలుగురు డైరెక్టర్‌లు పదవిచ్చుతులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో పాలకవర్గానికి రెండుసార్లు పదవి కాలాన్ని పొడిగించింది. ప్రతి మూడు నెలలకోసారి సింగిల్ విండోలో డిసిఓ ఆడిటింగ్ చేస్తారు. జిల్లా ఆడిటింగ్ అధికారి తుమ్మల రామకృష్ణ ఆడిటింగ్ నిర్వహించి సింగిల్ విండో సొసైటిలో లోన్ తీసుకున్న ఇద్దరిని మొండి బకాయిదారులుగా గుర్తించి ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌కు చెందిన డైరెక్టర్ గోగూరి ప్రభాకర్‌రెడ్డిని, బండలింగంపల్లి గ్రామానికి చెందిన కస్తూరి రామచంద్రారెడ్డి, సింగిల్ విండోలో మొత్తం ఏడు లక్షల రూపాయలకు పైగా అప్పు తీసుకొని చెల్లించకపోవడంతో (ఓవర్ డ్యూ) కింద తేలడంతో సింగిల్ విండో డైరెక్టర్ పదవుల నుండి తొలగించడం జరిగింది. అదేవిధంగా అల్మాస్‌పూర్ సొసైటిలో ఇద్దరు డైరెక్టర్‌లను డిఫాల్టర్ కింద తొలగించారు. అల్మాస్‌పూర్ డైరెక్టర్ నాగేల్లి వెంకట్‌రెడ్డి రెండు లక్షల రూపాయలు, వీర్నపల్లి డైరెక్టర్ నాలుగు లక్షల రూపాయలు సొసైటికి బకాయి పడగా ఆడిటింగ్‌లో తేలడంతో ఇద్దరు డైరెక్టర్‌లపై వేటు పడింది.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 13, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బండలింగంపల్లి గ్రామానికి చెందిన గూడూరి మనోహర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సైకే రాహుల్‌రెడ్డి కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్ డ్రైవర్,యజమాని గూడూరి మనోహర్‌ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండుకు పంపించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్టయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సైకే రాహుల్ రెడ్డి హెచ్చరించినారు.



## సి పి ఐ పార్టీ ఆధ్వర్యం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వారోత్సవాలు

**ముఖ్య అతిథిగా సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి,చెన్న విశ్వనాథం**

**మేడిపల్లి, సెప్టంబర్13(జనంసాక్షి):** ఈ నెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతంగా సాయుధ పోరాటా ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని,భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో 4000 మంది అమరత్వం పొందినారని పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని అన్నారు. నాటి నుండి నేటి వరకు దోపిడీ ప్రజలపై కొనసాగుతూనే ఉందని కానీ రూపాలు మారినాయని మారిన రూపాల కల్పనంగా పంతాలు మార్చుకొని ప్రజల పక్షనా నిలబడి పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 17 తారీకు నాడు జగిత్యాలలో దేవిశ్రీ గార్డెన్ లో ముగింపు సభ జరగనుంది ఆ సభకు మెట్ పల్లి నుండి జగిత్యాల వరకు బైక్ ర్యాలీ తీయడం జరుగుతుంది .ఆ ర్యాలీలో ప్రజలు అందరు పాల్గొని ఈ ముగింపు సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.



## పరిశ్రమలు .(డీట్) సమీక్షా సమావేశం

**పరిశ్రమ శాఖ పనితీరు పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశ్రమ శాఖ పనితీరుపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని, ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని, అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమ శాఖ అధికారులు, టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలను మన యువత వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఈ అంశాన్ని జిల్లా ఉపాధి అధికారి ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, రోడ్డు రవాణా అధికారి రంగారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని ఇరువురు మహిళలను అధికారులు అమ్మానాన్న ఆశ్రమానికి తరలించారు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు మరియు జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా పెద్దపల్లి మరియు రామగుండం ప్రభుత్వ హాస్పిటల్ లో (02) మతి స్థిమితం లేని మహిళలు ఉంటున్నారని అలాగే అక్కడికి వచ్చిన ప్రజలను మరియు హాస్పిటల్ యొక్క సిబ్బందిని నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని,హాస్పిటల్ సూపర్డెంట్ జిల్లా సంక్షేమ శాఖ అధికారికి సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత,వారిని అక్కడ ఉంచడం సురక్షితం కాదని వారిరువురిని శుక్రవారం చౌటుప్పల్ లో గల అమ్మానాన్న ఆశ్రమానికి తరలించడం జరిగింది.



## బొంపల్లిలో క్వారీలలోనీ బ్లాస్టింగ్ వల్ల పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతుల ఆందోళన

**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామ పరిసరాల్లో క్వారీల్లో జరుగుతున్న బాంబ్ బ్లాస్టింగ్‌పై రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. పెద్దపల్లి – ధర్మారం రోడ్డుపై బొంపల్లి వద్ద రైతులు రోడ్డుపై రాస్తారోకో చేశారు. క్వారీల్లో పేలుళ్ల కారణంగా పంటలు తీవ్ర నష్టానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సమస్యపై పిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేవని రైతులు ఆసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు.



# రైతుకు యూరియా బస్తా అందించని కాంగ్రెస్ దగా ప్రభుత్వం

- సకాలంలో రైతులకు యూరియా అందించాలి..
- లేని యెడల రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం..
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి..



**ఆర్మూర్,సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** రైతులకు ఒక్క బస్తా యూరియా అందించలేని కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం కాదని, రైతు దగా ప్రభుత్వమని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యూరియా దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా వరి పొట్ట దశలో ఉందని వారం రోజుల్లో యూరియా కొరత తీర్చినట్లయితే పంట దిగుబడి తగ్గి రైతులకు తీవ్ర ఆర్థిక ఇబ్బంది ఏర్పడుతుందని వేముల ఫైర్ అయ్యారు.రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం చేతకానోడికి లక్షల కోట్లు ఖర్చుపెట్టి మూసి రివర్స్ పంపింగ్,ఫ్యూచర్ సిటీ,డల్లాస్ నగరం కడతామని బుద్దరా?న్ మాటలు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ,కేటీఆర్ ను,హరీష్ రావును ఎప్పుడు జైల్లో పెడదామన్న ఆలోచన తప్ప రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రెండేళ్లలో రెండు లక్షల 20వేల కోట్ల అప్పు చేసి కూడా రోడ్లపై ఉన్న ఒక్క గుంత కూడా పూడ్చలేదన్నారు.నాలుగు లక్షల కోట్లతో ఒక్క ప్రాజెక్టు, బ్రిడ్జి కట్టిన దాఖలాలు లేవన్నారు.సకాలంలో రైతులకు వెంటనే యూరియా సరపరా చేయాలని లేని పక్షంలో రైతులతో,మహిళలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.



# వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్ ను సందర్శించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి పట్టణంలో పర్యటించి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న హౌసింగ్ బోర్డ్ వైకుంఠధామం యందు అత్యవసరంగా ఏర్పాటు చేయబడుతున్న రోడ్డు పనులను మరియు వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్ ను సందర్శించి వెంట ఉన్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రెవెన్యూ అధికారుల కు వెంటనే అత్యవసరంగా పునరుద్ధరణ పనులను చేపట్టవలసిందిగా ఆదేశించినారు అలాగే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించవలసిందిగా మరియు తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనిఆదేశించినారు ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మున్సిపల్ ఇంజనీర్ శంకర్, వేణు ప్రసాద్, కామారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గా రజితరెడ్డి!



**కరీంనగర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గా వెన్నం రజిత రెడ్డి నియామక ఆదేశ పత్రం అందుకున్నారు.ఈ నియామకానికి సహకరించిన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోన్స్ నరేందర్ రెడ్డి , పార్లమెంటు అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రజిత రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తూ, త్వరలోనే అన్ని డివిజన్ కమిటీలను పూర్తి చేసి తన బాధ్యతను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. నగరంలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మహిళా అదృశ్యం

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 13 జనం సాక్షి**
ఒక మహిళ అదృశ్యమైన ఘటన మాల్తుమ్మెద గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన కర్రె కవిత/రవి 2024 సంవత్సరంలో భార్యాభర్తలు ఇద్దరు జీవనోపాధి కోసం పని చేసుకునేందుకు హైదరాబాద్ వెళ్లారు.ఆ సమయంలో భార్యాభర్తల మధ్య వివాదాలు తలెత్తాయి.దానితో భర్తకు చెప్పకుండా తన బంధువుల ఇంటికి వెళ్లిందని మూడు రోజుల తర్వాత కవిత తిరిగి మాల్తుమ్మెద గ్రామానికి వచ్చింది.రాఖీ పండుగ నాడు పిల్లలు తో కలిసి నాగిరెడ్డి పేట గ్రామానికి చేరుకుందని దానితో తల్లి బోయిని పోచమ్మ ఏమైందని అడగగా కుటుంబ సమస్యలు ఏర్పడ్డాయని చెప్పడంతో గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడదామని తల్లి పోచమ్మ సూచించారు. కవిత వారం రోజులపాటు ఫిర్యాదుదారులు ఇంట్లోనే ఉన్నది.16వ తేదీన ఉదయం లేచిసరికి కవిత ఇంట్లో కనిపించకపోవడంతో భర్త రవికి సమాచారం ఇచ్చి సమీప గ్రామాలలో బంధువుల ఇళ్లలో వెతికారు. అయినా గాని ఆమె ఆచూకీ కనిపించలేదు. ఫిర్యాదుదారులు కవిత ఫోన్కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చిందని తెలిపారు.కవిత కనిపించకుండా పోయిన సమయంలో పచ్చ రంగు చీర ఉందని ఎత్తు సుమారు ఐదు అడుగులు మూడు అంగుళాలు సాధారణ రంగు కలిగి ఉందని అందువల్ల ఫిర్యాదుదారులు తన కూతుర్ని వెతకడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిటిషన్లు పేర్కొనగా స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

### అక్రమంగా నిల్వ ఉంచిన ప్రభుత్వ పేదల రేషన్ బియ్యం పట్టివేత

**ఎస్ఐ ఆవుల తిరుపతి**

**వీణవంక సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :**
వీణవంక ఒకరిఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ప్రభుత్వ పేదల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉన్నాయని సమాచారం మేరకు సాయంత్రం నాలుగు గంటలకు తనిఖీ చేయగా అక్కడ సుమారు 12 బియ్యం బస్తాలు ఐదు క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉండగా పోలీసులు శనివారం రోజున అట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి అట్టి పిడిఎస్ బియ్యం గురించి విచారించగా విచారణలో వీణవంక గ్రామానికి చెందిన లోకిని స్వామి ఇట్టి ప్రభుత్వ బియ్యాన్న అక్రమంగా నిలువ చేసినట్లు విచారణలో వెల్లడైంది.ఇట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అనంతరం వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# వందే భారత్ రైలు ఇందూరుకు రానుంది



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :**
నిజామాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన వందే భారత్ రైలు త్వరలోనే నిజామాబాద్ ముంబై మధ్య ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ మాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎంపీ అర్వింద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాతో ఉన్న వ్యాపార, వాణిజ్య సంబంధాల నేపథ్యంలో కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు వందే భారత్ రైలు మంజూరు కోసం చేసిన వినతి, మంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్ లో ఉందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే బైపాస్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. 2015 కాలంలో ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా మధ్య రైల్వే లైన్ పై అప్పటి సీఎం కేసీఆర్ సంతకం చేయలేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ సొంత నిధులతో సంబంధిత రైల్వే లైన్ పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై తనవంతుగా వ్యాపారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షులుగా రాజు, కార్యదర్శిగా శ్రీనివాసరావుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలితతో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు
అనంతరం మీడియా సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ తప్పు చేసిన వారి విషయంలో మత ప్రస్తావన విషయం ఎందుకని ప్రశ్నించారు. హిందూ ముస్లింల విషయంలో గంగ జాముని తెహజీబ్ హిందువుల విషయంలో అంటూ ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు జమున ఎందుకపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇటీవల జిల్లాలో ఐసిస్ ఉగ్రవాదుల ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా లవ్ జిహాద్ కోసం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యకతన సేవా పక్షం జిల్లా కార్యాశాల శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలన్నీ బీజేపీ కైవసం చేసుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలువదని స్వయంగా క్యాడరే ఫోన్స్ చేస్తున్నారని, కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదని, మాకు బీజేపీ టికెట్ ఇవ్వండని మోర పెట్టుకుంటున్నారన్నారు. ఇందూరు అన్ని స్థానాల్లో బీజేపీ కైవసం చేసుకుంటుందని, కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు ప్రతి రంగంలో బీజేపీ ప్రభుత్వమే కృషి చేస్తోంది. తెలంగాణలో కూడా అదే విధంగా బీజేపీ జెండా ఎగరబోతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, న్యాలం ???, ఉపాధ్యక్షులు రాంచందర్, పాలేపు రాజు, నర్సారెడ్డి, జిల్లా, నగర, మండల స్థాయి నాయకులు, పాల్గొన్నారు.